నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 102 సోమవారం, 14 సెప్టెంబర్ 2026 | పేజీలు -4 | వెల : 3/-

వాస్తవ తెలంగాణ

విలేఖరులు కావలెను

call:8499902850

# శాంతి సందేశంతో ముగిసిన బ్రిక్స్





- పశ్చిమాసియా ఉద్రిక్తతలపై సంయమనం పాటించాలి
- మోదీ దౌత్య చొరవతో కీలక ఉమ్మడి ప్రకటనకు ఆమోదం
- బ్రిక్స్‌కు రాబోయే 20 ఏళ్ల విజన్ అవసరమన్న ప్రధాని మోదీ
- మారుతున్న ప్రపంచ క్రమానికి సంకేతంగా సదస్సు: అమెరికా మీడియా

**వాస్తవ తెలంగాణ** : భారత్ అధ్యక్షతన న్యూఢిల్లీలోని భారత్ మండపంలో రెండు రోజుల పాటు నిర్వహించిన 18వ బ్రిక్స్ సదస్సు కీలక నిర్ణయాలతో ఆదివారం మధ్యాహ్నం ముగిసింది. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై వాటి ప్రభావం వంటి అంశాలపై సభ్య దేశాల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ.. ఉమ్మడి ప్రకటనకు ఏకాభిప్రాయం సాధించడం సదస్సులో ప్రధాన విజయంగా నిలిచింది. రెండు రోజుల పాటు జరిగిన సమావేశాల్లో ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, ఇంధన భద్రత, సరఫరా గొలుసులు, సాంకేతికత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

## పశ్చిమాసియాపై ఆందోళన

పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభంపై బ్రిక్స్ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. పరిస్థితులు మరింత దిగజారకుండా అన్ని పక్షాలు సంయమనం పాటించాలని పిలుపునిచ్చాయి. ఏ దేశాన్నీ నేరుగా ప్రస్తావించకుండా.. ఉద్రిక్తతలను పెంచే చర్యలకు దూరంగా ఉండాలని ఉమ్మడి ప్రకటనలో సూచించాయి. పౌర మౌలిక సదుపాయాలు, అణు కేంద్రాలపై దాడుల పట్ల కూడా బ్రిక్స్ దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అంతర్జాతీయ వాణిజ్యం, సరఫరా గొలుసులు, ఇంధన ప్రవాహానికి అంతరాయం కలగకుండా సమష్టి చర్యలు అవసరమని స్పష్టం చేశాయి. సభ్య దేశాల మధ్య ఉన్న విభేదాలను పక్కనపెట్టి ఈ అంశంపై ఉమ్మడి వైఖరికి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## 20 ఏళ్ల విజన్ అవసరం

సదస్సు ప్రారంభోపన్యాసంలో ప్రధాని నరేంద్ర మోదీ బ్రిక్స్ భవిష్యత్ ప్రణాళికపై కీలక సూచనలు చేశారు. గత రెండు దశాబ్దాల్లో అంతర్జాతీయ వేదికపై బ్రిక్స్ ప్రత్యేక గుర్తింపు సాధించిందని పేర్కొన్న ఆయన.. రాబోయే 20 ఏళ్లకు స్పష్టమైన, ప్రతిష్ఠాత్మక విజన్‌తో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. పరస్పరం దేశాల అభిప్రాయాలను గౌరవించుకుంటూ ఏకాభిప్రాయంతో ముందుకు సాగాలని సూచించారు. ఘర్షణలకు బదులుగా సహకారం, అందరినీ కలుపుకొని అభివృద్ధి సాధించడమే బ్రిక్స్ లక్ష్యంగా ఉండాలని మోదీ స్పష్టం చేశారు. సదస్సులో తీసుకున్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా పటిష్ఠమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

## వాణిజ్యం, పెట్టుబడులపై దృష్టి

బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ కూడా సదస్సులో కీలకంగా నిలిచింది. సభ్య దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, సాంకేతిక సహకారం, ఎంఎస్ఎంఈల అభివృద్ధి, ప్రమాణాల సహకారం వంటి అంశాలపై వ్యాపార ప్రముఖులు, మంత్రులు, దేశాధినేతలు చర్చించారు. బ్రిక్స్ దేశాల మధ్య అంతర్గత వాణిజ్యాన్ని మరింత పెంచడం, పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై ఫోరమ్ చేసిన సిఫార్సులు సదస్సు నిర్ణయాల్లో ప్రతిబింబించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక ప్రయోజనాలను కాపాడేందుకు సమష్టి సహకారం అవసరమన్న అభిప్రాయం వ్యక్తమైంది.

## మారుతున్న ప్రపంచ క్రమానికి సంకేతం

న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సుపై అంతర్జాతీయ మీడియా కూడా ప్రత్యేకంగా దృష్టి సారించింది. ముఖ్యంగా అమెరికా మీడియా దీనిని మారుతున్న ప్రపంచ క్రమానికి సూచికగా విశ్లేషించింది. అభివృద్ధి చెందుతున్న దేశాల తరఫున అంతర్జాతీయ వేదికపై భారత్, చైనా ఎంత ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్నాయన్నది చర్చనీయాంశంగా మారింది. భారత్, చైనాల మధ్య సంబంధాల్లో ఉన్న సవాళ్లు, అమెరికాతో ఇరు దేశాల సంబంధాల్లో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో బ్రిక్స్ వేదిక ప్రాధాన్యం మరింత పెరిగిందని అంతర్జాతీయ విశ్లేషణలు పేర్కొన్నాయి. విభిన్న రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు ఉన్న దేశాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉమ్మడి ప్రకటనకు ఆమోదం పొందడం భారత్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు కీలక విజయంగా నిలిచింది.

# ఆర్యవైశ్యుల ఆత్మగౌరవానికి ప్రభుత్వం అండ

- ఉప్పల్ భగాయత్‌లో ఆత్మగౌరవ భవన్‌కు సీఎం రేవంత్ శంకుస్థాపన
- రాజకీయాల్లో తమ వాటా తామే సాధించుకోవాలని పిలుపు



**వాస్తవ తెలంగాణ** ఆర్యవైశ్యులు ఆత్మగౌరవానికి అధిక ప్రాధాన్యం ఇచ్చే సమాజమని, వారి అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నిర్మించనున్న ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల సామాజిక, ఆర్థిక, రాజకీయ పాత్రను కొనియాడుతూ మాట్లాడారు. ఆర్యవైశ్యులు కష్టాల్లో ఉన్నా గౌరవంగా జీవించాలనే తత్వం కలిగిన వారని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో, వ్యాపార రంగంలో వారి పాత్ర ఎంతో కీలకమని సీఎం పేర్కొన్నారు. సమాజానికి సేవలందించిన దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యను స్మరించుకుంటూ, రాజకీయాల్లో తన ఎదుగుదలను ముందుగానే గుర్తించి విలువైన సూచనలు చేశారని చెప్పారు. హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు ఆర్యవైశ్య సమాజానికి గర్వకారణమని పేర్కొన్న సీఎం, ఈ వర్గానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభించాలంటే ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, ఇది పేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఉపయోగపడే కేంద్రంగా మారాలని ఆకాంక్షించారు.

# పార్టీ మార్పు ప్రచారానికి కొండా దంపతుల చెక్

## కాంగ్రెస్‌లోనే కొనసాగుతాం.. వేరే ఆలోచన లేదు

- ఇటీవలి పరిణామాల నేపథ్యంలో స్పష్టత
- రాజకీయ వర్గాల్లో మాత్రం చర్చ కొనసాగుతూనే



**వాస్తవ తెలంగాణ** మంత్రి పదవి కోల్పోయిన తర్వాత కొండా సురేఖ, కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళీ రాజకీయ భవిష్యత్తుపై సాగుతున్న ఊహాగానాలకు కొండా దంపతులు తెరదించే ప్రయత్నం చేశారు. పార్టీ మార్పుపై జోరుగా ప్రచారం సాగుతున్న వేళ.. కాంగ్రెస్‌ను వీడే ఉద్దేశం తమకు లేదని, పార్టీతోనే రాజకీయ ప్రయాణం కొనసాగుతుందని కొండా మురళీ స్పష్టం చేశారు. తమకు ఎలాంటి 'ప్లాన్‌ఏ', 'ప్లాన్‌బీ' లేదని, కొందరు చేస్తున్న ప్రచారాన్ని నమ్మొద్దని పేర్కొన్నారు. తమ కుమార్తె సుస్మితకు వేర్వేరు ఆలోచనలు ఉంటే అవి ఆమె వ్యక్తిగత విషయాలేనని, తమ రాజకీయ నిర్ణయాలతో సంబంధం లేదని స్పష్టం చేసినట్లు తెలిసింది. అయితే, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలే ఈ ప్రకటనకు కారణమా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ముఖ్యంగా మంత్రిగా సురేఖ ఉన్నప్పుడు ఓఎస్డీగా పనిచేసిన సుమంత్‌కు సంబంధించిన వ్యవహారం తర్వాత కొండా కుటుంబం మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించిన వివిధ అంశాలపై సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో అనేక ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ, వాటిపై ప్రభుత్వం లేదా దర్యాప్తు సంస్థల నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద దీనికి సుమంత్‌కు సంబంధించిన కీలక ఆధారాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇక మంత్రి పదవి నుంచి తప్పుకున్న తర్వాత కూడా కొండా కుటుంబం రాజకీయంగా దూకుడుగా వ్యవహరిస్తుందా? లేక అధిష్ఠానం సూచనల మేరకు సంయమనం పాటిస్తుందా? అనే అంశం కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ క్రమశిక్షణ, భవిష్యత్ రాజకీయ సమీకరణాల దృష్ట్యా కొండా దంపతులు ప్రస్తుతానికి వివాదాలకు దూరంగా ఉండే వ్యూహాన్ని అవలంబిస్తున్నట్లు పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.




# నాదే తప్పు

## మూల్యం చెల్లించుకుంటున్నా

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
- రోడ్లు, ట్రాఫిక్ కష్టాలపై రియాక్షన్
- ముంబయి ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సూచనలు



**వాస్తవ తెలంగాణ** : ముంబయి రోడ్ల పరిస్థితి, ట్రాఫిక్ కష్టాలపై కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముంబయిలో ఇండోఅమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన 22వ ఇండోఅమెరికన్ కార్పొరేట్ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి గంట ఆలస్యంగా వచ్చినందుకు అక్కడి వారికి క్షమాపణలు చెప్పారు. తాము ముందుగానే బయల్దేరినప్పటికీ.. ట్రాఫిక్ సమస్యల వల్ల ఆలస్యమయ్యిందన్నారు. తన తప్పునకు మూల్యం చెల్లించుకుంటున్నానని పేర్కొనడంతో కార్యక్రమంలో నవ్వులు విరిశాయి. 'ఈ కార్యక్రమానికి గంట ఆలస్యంగా వచ్చాను. ఎందుకంటే నేను వర్లీ ప్రాంతం నుంచి ఈ హోటల్‌కు వచ్చేటప్పుడు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయాను. నిజానికి నేను చేసిన తప్పునకు మూల్యం చెల్లిస్తున్నాను. ఎందుకంటే 19952000 మధ్య నేను మహారాష్ట్ర ప్రజా పనుల శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు 55 ఫ్లైఓవర్లు, బాంద్రావర్లీ సీ లింక్, ముంబయిపుణె ఎక్స్‌ప్రెస్‌వేలను నిర్మించే అవకాశం వచ్చింది. కానీ, ఆ సమయంలో సరైన సాంకేతికత అందుబాటులో లేనందున వాటిని చేపట్టలేకపోయాం. నగరంలో ట్రాఫిక్ రద్దీ పెరిగే కొద్దీ.. దశాబ్దాల క్రితం రూపొందించిన మౌలిక సదుపాయాలు ఇబ్బందికరంగా మారుతున్నాయి' అని గడ్కరీ పేర్కొన్నారు.

### వాణిజ్యం.. ఇంధనం.. ఖనిజం

భారత్‌అమెరికా మధ్య కుదిరిన సాంకేతిక సహకారంతో దేశం ఎదుర్కొంటున్న అనేక అభివృద్ధి సవాళ్లు పరిష్కారమవుతాయని గడ్కరీ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి, పాత ఫ్లైఓవర్లు మార్చడం, అధునాతన నిర్మాణ సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం కేవలం సంప్రదాయ డిజైన్లపైనే ఆధారపడకుండా.. కొత్త సాంకేతికత ఆధారిత నిర్మాణాలతో భర్తీ చేయాలని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు సలహా ఇచ్చినట్లు తెలిపారు.

### భారత్ సామర్థ్యాలు.. అమెరికా వనరులు

పుణెలో ₹50వేల కోట్ల విలువైన ప్రతిపాదిత మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్‌ను ప్రస్తావిస్తూ.. ఒకే సెట్ పిల్లర్లపై అనేక స్థాయిల ఫ్లైఓవర్లను నిర్మించడానికి మలేషియా సాంకేతికతను అవలంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సాంకేతికతతో అదే ఫ్లైఓవర్‌పై మెట్రో కారిడార్ సైతం ఏర్పాటు చేయడానికి వీలుంటుందన్నారు. ఇటువంటి బహుళస్థాయి మౌలిక సదుపాయాలు నగరాల్లో పెరుగుతున్న రద్దీ, రవాణా అవసరాలకు మెరుగైన పరిష్కారాన్ని అందించగలవన్నారు. భారత్ సామర్థ్యాలను అమెరికా వనరులు, సాంకేతిక నైపుణ్యంతో మేళవించి దేశంలోని వివిధ రంగాలను మరింత అభివృద్ధి చేయొచ్చన్నారు.

# అసెంబ్లీనుంచి గెంటేశారు

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** బీఆర్ఎస్ అసెంబ్లీలో ఉంటే వారి అవినీతి బట్టబయలవుతుందని ఉద్దేశ్యపూర్వకంగా బయటకు పంపారని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్ టి హరీశ్‌రావు ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన అంశం 22 ఏ నిషేధిత భూముల విషయంపై అసెంబ్లీ సాక్షిగా స్పష్టత వస్తుందనుకున్నామన్నారు. కానీ.. ఆశించిన బాధితులకు ఎలాంటి రిలీఫ్ రాలేదని తెలిపారు. మంత్రి పొంగులేటి అబద్దాల ప్రవాహాన్ని పారించారని విమర్శించారు. 'మహిళా ఎమ్మెల్యేల చీరెలు లాగారు, క్షమాపణ చెప్పాలి, మైకు ఇవ్వండి మాట్లాడడానికి' అంటే మమ్మల్ని సస్పెండ్ చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అడిగిన ఏ ఒక్క ప్రశ్నకూ ప్రభుత్వం సమాధానం చెప్పలేదన్నారు. సమస్యల మీద స్పందిస్తే బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అన్నట్టు చిల్లరగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పొంగులేటి తప్పు జరిగిందని మొత్తానికి ఒప్పుకున్నరన్నారు. ప్రజలను బాధ పెట్టినందుకు, క్షమాపణ చెబుతావని ఆశించామన్నారు.

## లోక్ అదాలత్‌లో 5,254 కేసులకు పరిష్కారం

### సైబర్ బాధితులకు రూ.20.27 లక్షల రీఫండ్
### జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :- జాతీయ లోక్ అదాలత్‌లో మెదక్ జిల్లాలో 5,254 కేసులకు పరిష్కారం లభించిందని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో 3,984 డీడీ, 538 ఐపీసీ, 732 ఈ-పెట్టీ కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. సైబర్ నేరాల బాధితులకు ఊరట కల్పించేలా 14 కేసుల్లో రూ.20.27 లక్షలను రీఫండ్ చేసినట్లు వెల్లడించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆలస్యం చేయకుండా ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలుపుదల చేసి తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీసు, కోర్టు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకుని సత్వర న్యాయం పొందాలని ప్రజలకు సూచించారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి..



నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం అధికారింగా నిర్వహించాలని బిజెపి లీడర్లు మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప అన్నారు. ఆదివారం నారాయణ పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వాళ్ళు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం అధికారం గా నిర్వహించాలని గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ గత 10 సంవత్సరాల్లో విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా కాలయాపన చేస్తుందన్నారు. తెలంగాణ సంస్కృతిని కించపరిచేలా బైరాన్ పల్లిలో మహిళలచే కించపరిచేలా బతుకమ్మను ఆడించారని అటువంటి దురాక్రమాలకు తెలంగాణ ప్రజలు నిజాం రజాకర్లకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కర్ణాటకలో, మహారాష్ట్రలో సెప్టెంబర్ 17 న ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తున్నాయని తెలంగాణ ప్రభుత్వంలో బిజెపి అధికారంలోకి రాగానే విమోచన దినోత్సవాన్ని స్వాతంత్రం దినోత్సవం జరుపుకున్నట్లుగా నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

### మెదక్ జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు..
### మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి



వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :- వినాయక చవితి పర్వదినం సందర్భంగా మెదక్ జిల్లా ప్రజలందరికీ మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలంతా వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షిద్దామని పిలుపునిచ్చారు. ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. విఘ్నేశ్వరుడి కృపతో మెదక్ జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## మట్టి గణపతినే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..

**ప్రశాంత వాతావరణంలో గణేష్ చతుర్థి జరుపుకోవాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :- గణేష్ చతుర్థిని జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు. విఘ్నేశ్వరుడి కృపతో ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగి, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణపతి ఆశీస్సులతో జిల్లాలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడాలని కోరుకున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణేష్ విగ్రహాలనే వినియోగించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిన్ విగ్రహాలను వినియోగించకుండా నీటి వనరుల కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. విగ్రహాల నిమజ్జనం సందర్భంగా స్వచ్ఛత, క్రమశిక్షణ పాటించాలని, ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు. ప్రజలంతా ఐకమత్యంతో పండుగను శాంతియుతంగా జరుపుకొని ప్రభుత్వానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కాప్రాలో రూ.1.13 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.. పాల్గొన్నా బైరీ నవీన్ గౌడ్..



ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్,/ మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ కాప్రా డివిజన్‌లో ప్రాథమిక మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా మరో కీలక అడుగు పడింది. ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం కాప్రా డివిజన్‌లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ పనులలో మనోజ్ ఎన్‌క్లేవ్‌లో యూజీడీ పనులు (రూ.18 లక్షలు), దాబా గార్డెన్స్‌లో (రూ.30 లక్షలు), గురు రాఘవేంద్ర కాలనీలో రోడ్డు పనులు (రూ.35 లక్షలు), మరియు పద్మారావు నగర్ కాలనీలో (రూ.30 లక్షలు) చేపట్టిన పనులు ఉన్నాయి. ప్రాథమిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, స్థానిక నివాసితుల పౌర సమస్యలను పరిష్కరించడం తమకు ప్రాధాన్యతగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసి, నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు, స్థానిక నివాసితులు పాల్గొన్నారు.

# గుట్టలు మాయం... గుంతల మయం

### అక్రమ మట్టి, మొరం తవ్వకాలపై అధికారులు మౌనమేలా






చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి సెప్టెంబర్ 13 మట్టి మాఫియాపై అధికారులు చర్యలు తీసుకుంటారా.. గ్రామ పాలన అధికారుల జాడ ఎక్కడ తవ్వకాలకు అడ్డుకట్ట పడేనా..! చౌటకూర్ మండలంలోని శివంపేట, తాడ్దానిపల్లి, గొంగ్లూరు, సుల్తాన్పూర్ గ్రామాల శివారుల్లోని గుట్టలు మాయమై గుంతలు ప్రత్యక్షమైనప్పటికీ ప్రభుత్వ అధికారుల్లో స్పందించడం లేదు. ఆయా గ్రామాల శివారు ప్రాంతాల్లోని అసైన్డ్, ప్రభుత్వ భూముల్లో మట్టి మాఫియా యదేచ్ఛగా రాత్రి వేళల్లో మొరం, మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుం టున్నా అధికారులు మౌనం వీడటం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఆయా గ్రామాల్లో గుట్టలు మాయమై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడినప్పటికీ, మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు తమకేమిపట్టనట్లుగా వ్యవహరిసు న్నారన్న విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు సమన్వయంతో వ్యవహరించాల్సిన ఆయా శాఖల అధికారులు మాకేందుకులే అని మిన్నకుండిపోతున్నారని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ స్థారు లో ప్రభుత్వ వనరులను పర్యవేక్షించేందుకు ప్రభుత్వం గ్రామ పాలన అధికారుల వ్యవస్థను పునరుద్ధరించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందంటున్నారు. ప్రతీ పంచాయతీకి గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమిం చింది. అయితే, రెవెన్యూ అధికారులు వారికి ఇతర బాధ్యతలు అప్పగించడంతో వారు గ్రామాల వైపు కన్నెత్తి కూడాస్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకపోయినప్పటికీ, ప్రభుత్వ భూముల్లో అనుమతులు ఉన్నట్లుగా తవ్వకాలు సాగిస్తుండం విస్మయం కలిగిస్తున్నది. ఒక వేళ అనుమతులు లేని తవ్వకాలకు అడ్డుకట్ట వేయకుండా ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనుకోకుండా ఎవరైనా విద్యార్థి ఆ గుంతల్లో పడితే పరిస్థితి ఏమిటి? ప్రమాదం జరిగే వరకు అధికారులు వేచి చూస్తారా? ప్రాణనష్టం జరిగితే బాధ్యత ఎవరిది? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రమాదకర గుంతలకు రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. . తవ్వకాలతో మారిపోయిన భూమి స్వరూపం...శివంపేట, తాడ్దానిపల్లి, గొంగ్లూరు, సుల్తాన్పూర్ గ్రామాల శివారుల్లోని ప్రాంతాన్ని పరిశీలిస్తే భారీగా మట్టి తొలగించిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. పెద్ద ఎత్తున తవ్వకాలు జరుపడంతో భూమి స్వరూపం పూర్తిగా మారిపోయింది. ఎక్కడ చూసిన ధ్వంసమైన పార్మేషన్ రహదారులు, తవ్వకాలతో ఏర్పడిన లోతైన గుంతలే దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల సహజ సిద్ధంగా ఏర్పడిన రాళ్లు, గుట్టలను తొలగించినట్లు కనిపిస్తోం ది. ప్రభుత్వ భూములు ఆక్రమార్కులకు ఆదాయ వనరులుగా మారడంతో అడ్డుకట్ట పడేదెన్నడని ప్రశ్నిస్తున్నారు. . రెవెన్యూ, మైనింగ్, పోలీసుల.... నిఘా ఎక్కడ?.... అక్రమ మట్టి, మొరం తవ్వకాలు నిజంగా జరుగుతున్నాయా లేదా అన్నది అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి తేల్చాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు జరిగి ఉంటే భూమి విస్తీర్ణం ఎంత? ఎంత మొత్తంలో మట్టి, మొరం తరలించారు? ఎన్ని వాహనాలు వినియోగించారు? అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. ఆయా గ్రామాల శివారుల్లో తవ్వకాలు జరిగిన ప్రాంతాలను రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు ఏర్పాటు చేయడంతో పాటు, అనుమతులు లేకుండా తప్వకాలు జరిగితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు మేల్కొని క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## షాపూర్ నగర్‌లో ధనుషదేశీత్ కా గణేష్ ఘన స్వాగతం

### డప్పు చప్పట్లు.. ఒగ్గుడోలు.. బోనాలు.. డీజే సందడి మధ్య వైభవంగా గణనాథుడి ఆగమనం



షాపూర్ నగర్: వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.... షాపూర్ నగర్‌లో ధనుషదేశీత్ కా గణేష్ స్వాగతం, ఆగమనం కార్యక్రమం రాంబాటి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. గణనాథుడిని పొలిమేరల నుంచి ఘనంగా స్వాగతిస్తూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డప్పు చప్పట్లు, ఒగ్గుడోలు, బోనాలు, డీజే సంగీతం మధ్య భక్తుల ఉత్సాహం అంబరాన్ని తాకింది. యువత, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. మార్వాడిల సంప్రదాయ కళారూపాల ప్రదర్శనలు, నృత్యాలతో షాపూర్ మార్కెట్ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. రాంబాటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. గణనాథుడి ఆగమనాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో షాపూర్ మార్కెట్ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా రాంబాటి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి గణేష్ ఉత్సవాలకు ప్రత్యేకత ఉండటంతో గణనాథుడిని మరింత ఘనంగా ఆహ్వానించి ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను రాంబాటి విశాలాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన షాపూర్ మార్కెట్ వాసులకు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన మున్సిపల్ సిబ్బంది, సంబంధిత సిబ్బంది, పోలీసు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాపూర్ మార్కెట్ వాసులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘన స్వాగతం పలికారు.



## టియుడబ్ల్యూ ఐజేయు కార్యవర్గ సభ్యులకు సన్మానం పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ నియోజకవర్గంలో నూతనంగ ఏర్పడ్డ టియుడబ్ల్యూ ఐజేయు కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ అభివృద్ధికి కృషి చేస్తారని చెప్పారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి, శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సయ్యద్.ఆసిఫ్.జిల్లా కమిటి సభ్యులు.హసీబ్ పటేల్.నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు సత్యం, ప్రధాన కార్యదర్శి కే. భూమయ్య, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బి. రాములు, ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. జావిద్, ఉపాధ్యక్షులు బిరాదర్ సంగప్ప, జి. విఠల్, ఎన్. శ్రీనివాస్, మూడ అశోక్ కుమార్, నిసార్, కోశాధికారి నాథేక్, రవీందర్, సంయుక్త కార్యదర్శులు ఎం.ఏ. రషీద్, జైపాల్ రెడ్డి, అంజయ్య, అంబాదాస్, మాణిక్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వీరారెడ్డి మరియు పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మేడ్చల్ నియోజకవర్గం లో పలు డివిజన్లలో ఎల్ఈడి లైట్లను పంపిణీ చేసిన పిసరి మహిపాల్ రెడ్డి

**--మండపాలకు ప్రభుత్వ ఉచిత విద్యుత్ ను జాగ్రత్తగా వాడుకోవాలి.. మహిపాల్ రెడ్డి.**



కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి ,నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని,మేడ్చల్ నియోజకవర్గం లోని దేవరయాంజల్ ,శివశివాని కాలనీ,మల్లన తండా, హకీంపేట్, సింగాయిపల్లి, హకీంపేట్ ఫేస్-2 , పోతాయిపల్లి,మందాయిపల్లి,తూంకుంట , ఎలిగల గూడెం, ఉప్పరపల్లి, బోమరాష్పేట్,శామీర్ పేట్, శమీర్పేట్ ఫేస్-2 ,జగంగూడ,గౌడవెల్లి ,కొంపల్లి,బహదుర్పల్లి, మరియు జవహర్ నగర్ ప్రాంతాలకు సంబంధించి మొత్తము 146 గణేష్ మండపాల నిర్వాహకులకు ఉచితంగా ఎల్ఈడీ (ఎల్ ఈ డి) లైట్ల పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రతి గణేష్ మండపానికి ప్రభుత్వం ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తున్నారని మండప నిర్వాహకులు విద్యుత్ వైరింగ్ విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ శాఖ నిబంధనలు పాటించాలని, మండపాలకు పోలీస్ శాఖ వారితో ఉచిత పెర్మిషన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకుండా అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి కోరారు.

# ఆర్. కృష్ణయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బండమీది వెంకటేష్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్; బీసీ వర్గాల రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని విద్యానగర్ బీసీ భవన్‌లో ఘనంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్. కృష్ణయ్యకు నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండమీది వెంకటేష్ మాట్లాడుతూ, బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఆర్. కృష్ణయ్య దశాబ్దాలుగా సాగిస్తున్న ఉద్యమం ఆదర్శప్రాయమని కొనియాడారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి వల్ల బీసీ సమాజంలో చైతన్యం పెరిగిందని పేర్కొన్నారు. బీసీల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన పోషిస్తున్న పాత్ర విశేషమన్నారు. బీసీ వర్గాలు ఎదుర్కొంటున్న వివక్ష, అసమానతలను రూపుమాపేందుకు సంఘటిత పోరాటం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని వెంకటేష్ అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన సముచిత ప్రాతినిధ్యం, విద్యా మరియు ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు, రాజ్యాంగబద్ధ హక్కులు సాధించే వరకు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవాపేట్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్, జిల్లా నాయకుడు లింగం ముదిరాజ్, శంకర్‌పల్లి మండల బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చీర సాయి, నవాపేట్ మండల ఉపాధ్యక్షుడు గొల్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు ఆర్. కృష్ణయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, బీసీ వర్గాల హక్కుల సాధనతో పాటు సామాజిక సమానత్వం కోసం మరింత శక్తివంతంగా ఉద్యమాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.

# ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ

**---పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు వజ్రెష్ యాదవ్, మందుముల పరమేశ్వర్‌రెడ్డి.**



ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తో కలిసి మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినాయక చవితి పురస్కరించుకొని వినాయక ప్రతిమను మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సమాజ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే భవన నిర్మాణానికి శుభాకాంక్షలు తెలిపారు. సమాజ అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవానికి ఈ భవనం ఒక ముఖ్యమైన వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.

# సుప్రీంకోర్టు నోటీసులను స్వాగతిస్తున్నాం

**తెలంగాణాలో ప్రైవేటు టీచర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**

**మెదక్ లో 2000 మంది ప్రైవేట్ టీచర్ల కోసం సంక్షేమ బోర్డు కావాలి**

**తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (టిపిటిఎఫ్) మెదక్ జిల్లా అధ్యక్షులు బాలసాయి హరిప్రసాద్**



మెదక్ తూప్రాన్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి నాగరాజ్ యాదవ్ :- ప్రైవేటు స్కూల్ టీచర్ల సంక్షేమానికి జాతీయ విధానం కావాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేయడాన్ని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం మెదక్ జిల్లా శాఖ హృదయపూర్వకంగా స్వాగతిస్తోందని, ప్రైవేట్ టీచర్ల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని జిల్లా అధ్యక్షులు బాలసాయి హరిప్రసాద్ తెలిపారు. సెప్టెంబర్ 10న న్యూఢిల్లీలో జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం కేరళకు చెందిన లిజిమోల్ జార్జ్ వేసిన ౹ాxూ ను స్వీకరించి కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాలు, చీజుజు కి నోటీసులు జారీ చేసి విచారణను 4 వారాలకు వాయిదా వేయడం చారిత్రాత్మకమని అన్నారు. కేంద్ర విద్యాశాఖ 2023-24 లెక్కల ప్రకారం దేశంలో 14.71 లక్షల స్కూళ్లు, 98 లక్షల మంది ఉపాధ్యాయులు, 24.8 కోట్ల మంది విద్యార్థులు ఉంటే, అందులో ఒక్క గుర్తింపు పొందిన ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూళ్లలోనే 37,30,047 మంది టీచర్లు పనిచేస్తున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. అయినా వారికి కనీస వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్ లాంటి భద్రత లేకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**మెదక్ జిల్లా పరిస్థితి – ముఖ్యమంత్రికి విజ్ఞప్తి:** 2024-25 ఖణxూజు లెక్కల ప్రకారం ప్రస్తుత మెదక్ జిల్లాలోనే సుమారు 109 ప్రైవేట్ స్కూళ్లలో 2,000 మందికి పైగా ప్రైవేట్ టీచర్లు పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 లక్షల మంది ప్రైవేట్ టీచర్లు ఉన్నారు. వీరందరి సంక్షేమం కోసం సుప్రీంకోర్టు స్ఫూర్తితో తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారు వెంటనే ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ టీచర్లను చట్టబద్ధ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రతా చట్టం తీసుకురావాలని, సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ టీచర్లకు అనుకూలంగా నివేదిక ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (టిపిటిఎఫ్ ) మెదక్ జిల్లా తరపున డిమాండ్ చేస్తున్నామని బాలసాయి హరిప్రసాద్ తెలిపారు.

# ఖో-ఖోలో శ్రీనిధి గ్లోబల్ స్కూల్ సత్తా!

**కుత్బుల్లాపూర్ జోనల్ స్థాయి అండర్-14 పోటీల్లో ద్వితీయ స్థానం**

**సుమారు 40 జట్ల మధ్య హోరాహోరీ పోరు.. విద్యార్థుల ప్రతిభకు అభినందనలు**



హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.... కుత్బుల్లాపూర్ జోనల్ స్థాయి అండర్-14 ఖో-ఖో పోటీల్లో శ్రీనిధి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. సుమారు 40 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించిన శ్రీనిధి గ్లోబల్ స్కూల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి సత్తా చాటింది. బాచుపల్లి సమీపంలోని సూర్య గ్లోబల్ స్కూల్ వేదికగా నిర్వహించిన ఈ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. ప్రతి మ్యాచ్‌లోనూ విద్యార్థులు సమన్వయం, వేగం, క్రమశిక్షణతో ఆడి ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చారు. చివరి వరకు పట్టుదలతో పోరాడి రన్నర్స్‌అప్‌గా నిలిచారు. విద్యార్థులు సాధించిన ఈ విజయంపై శ్రీనిధి గ్లోబల్ స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. పాఠశాల చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ కోమలాదేవి విజేత విద్యార్థులను అభినందించారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ శిక్షణ అందిస్తున్న కోచ్ శ్రీకాంత్‌ను ప్రత్యేకంగా అభినందించి, ఆయన మార్గదర్శకత్వాన్ని ప్రశంసించారు. కోచ్ శ్రీకాంత్ పర్యవేక్షణలో విద్యార్థులు క్రమశిక్షణతో, నిరంతర సాధనతో పోటీలకు సిద్ధమయ్యారని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థుల కృషి, జట్టు సమన్వయం, పట్టుదలే ఈ విజయానికి కారణమని తెలిపింది. విద్యార్థులతో పాటు కోచ్ శ్రీకాంత్‌ను ఉపాధ్యాయులు కూడా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని యాజమాన్యం ఆకాంక్షించింది.

# మట్టి గణపతినే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.. మెదక్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు



వాస్తవ తెలంగాణ న్యూస్, టేక్మాల్. గణేష్ చతుర్థిని జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మెదక్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పట్లోళ్ల మల్లికా అశోకూ కోరారు. విఘ్నేశ్వరుడి కృపతో ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగి, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణపతి ఆశీస్సులతో జిల్లాలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడాలని కోరుకున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణేష్ విగ్రహాలనే వినియోగించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వినియోగించకుండా నీటి వనరుల కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

# షార్ట్ సర్క్యూట్ తో నష్టపోయిన కుటుంబసభ్యులకు ధైర్యాన్ని అందించిన బి ఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



గాజులరామారం వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు... 125 - గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్లో ఈనెల 11వ తేదీన సాయంత్రం 7.00 గంటలకు ఇంట్లో జరిగిన ప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన బాధితుడు రెడ్డి ల్యాబ్స్ శ్రీనివాస్ ఇంటిని ఆదివారం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ స్థానిక నాయకులతో కలిసి ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అకస్మాత్తుగా జరిగిన విద్యుత్ ప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన శ్రీనివాస్ అధైర్యపడవద్దని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తీవ్రంగా నష్టపోయిన బాధితులు శ్రీనివాస్ కు వెంటనే నష్టపరిహారం అందేలా చూడాలని ఫోన్ ద్వారా అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకుంటామని, విద్యుత్ అధికారులతో చర్చించి బాధితుడికి నష్ట పరిహారం అందేలా చూస్తామన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ వెట్టనే స్పందించిన సర్పంచ్ సుధాకర్



వాస్తవ తెలంగాణ టేక్మాల్ టేక్మాల్ అంగడిబజార్ కొత్త రజక కాలనిలో మిషన్ భగిరథ పైప్ లికేజ్ కారణంగా ప్రభుత్వం కట్టిచ్చిన రజక కామ్యూనిటి హల్ బిస్మిట్ కింది బాగం నుండి బయటకు నీళ్లు రావడం జరిగింది పక్కకు ఉన్న ఇండ్ల లోనికి కూడా వచ్చాయి కావున గ్రామ సర్పంచ్ గారికి చెప్పాంగానే జేసీబీ సిబ్బందిని పంపించి గ్రామ సెక్రటరీ గారు కూడా చొరవ తీసుకోని బాగు చేపియడం జరిగింది రజాకా గల్లీ వాసులు సర్పంచ్ గారికి గృతజ్ఞతలు తెలియచేశారు గల్లీ వార్డ్ మెంబర్ యాదగిరి భాగ్యలక్ష్మి ఎర్రోళ్ల రమేష్ సాయమ్మోళ్ల అనిల్ గ్రామ పంచాయితీ సిబ్బంది బోయిని తుకారాం పాల్గొని లికేజ్ అవుతున్న నీటిని రాకుంట చేయడం జరిగింది ధన్యవాదములు తెలిపారు.

# మరింతా సహాయానికి తుడుం శ్రీనివాస్ మరో ముందడుగు..

### సదరం, వృద్ధాప్య,వికలాంగులకు పెన్షన్ల దరఖాస్తు కు వ్యక్తి గత సహాయం.. తుడుం శ్రీనివాస్



కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్,/ సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నంబర్: 9912907423 మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ దివ్యాంగులు, అనారోగ్యం ఉన్నవారికి ప్రత్యేక సూచన పక్షవాతం, డయాలసిస్, రక్తసంబంధిత వ్యాధులు లేదా ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న దివ్యాంగులు క్యాంప్‌కు వెళ్లలేని పక్షంలో, వెంటనే సదరెమ్ స్లాట్ బుక్ చేసుకునే సమయం లో తుడుం శ్రీనివాస్ కీసర సామాజిక సేవా కార్యకర్త దగ్గర ఉండి సహాయం చేస్తానని తెలిపారు.వీలు కుదిరినవారు సదరం స్లాట్ అప్లికేషన్ నెంబర్ తో దివ్యాంగుల పెన్షన్ కి అప్లై చేసుకోవాలని, ఆ తర్వాత పరీక్ష నిర్వహించుకోవాలి. సదరెమ్ పూర్తయ్యాక వచ్చిన రిపోర్టును అధికారులకు చూపించి పెన్షన్ దరఖాస్తు పూర్తి చేసుకోవచ్చు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆసరా పెన్షన్లు, దివ్యాంగ పెన్షన్లకు దరఖాస్తుల గడువు ఈనెల 15 (మంగళవారం) వరకు ఉంది. 57o వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర అర్హులందరూ ఈ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి అని కోరారు.కానీ కొంతా మందికి వీలు లేని సందర్భం లో,రోజువారి పనులు చేసుకునేవారు యథావిధిగా పనులకు వెళ్లేలా, వారి అప్లికేషన్ బాధ్యతలు మేము తీసుకుంటాము అని కీసర సర్కిల్ సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు.

## ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య..



శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్; ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం జరిగింది. స్థానిక సీఐ రుద్వీర్ కుమార్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ లో నివాసముంటున్న అల్లం దుర్గయ్య(47) చెత్త సేకరించుకుంటూ జీవిస్తున్నాడు. కాగా ఇతను గత మూడు సంవత్సరాలుగా షుగర్ వ్యాధితో బాధపడుతున్నాడని తెలిపారు. గత మూడు నెలల నుంచి షుగర్ వల్ల ఇంట్లోనే ఉంటున్నాడని చెప్పారు. ఇంట్లో ఉండడం వల్ల డిప్రెషన్కు గురై ఆదివారం ఉదయం సుమారు పదిన్నర గంటల తర్వాత తన టీవీఎస్ ఎక్సెల్ తీసుకొని ఇంట్లో నుంచి వెళ్ళిపోయి పతేపురం దగ్గర ఉన్న స్థలంలో తనతో పాటు తెచ్చుకున్న పెట్రోల్ ఒంటిపై పోసుకొని నిప్పు అంటించుకున్నాడని తెలిపారు. కాగా చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో మృతి చెందారని చెప్పారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## గణనాథుడి రాకతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి

### మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి.



వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :- వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా ప్రజలకు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గణనాథుడి నామస్మరణతో ప్రతి ఇంటా భక్తిభావం వెల్లివిరియాలని, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షించారు.వినాయక చవితిని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని తిరుపతిరెడ్డి కోరారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పండుగ సంబరాలతో పాటు ప్రకృతి పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గణనాథుడి కృపతో జిల్లా ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని, మెదక్ జిల్లా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## శాంతియుతంగా వినాయక ఉత్సవాలు మండపాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి..

### డీజేలకు అనుమతి లేదు... జిల్లా ,ఎస్పీ డీవీ శ్రీనివాసరావు




వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి :- వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు సూచించారు. జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుశాఖకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని అనుమతి పొందాలని స్పష్టం చేశారు. మండపాల ఏర్పాటుతో ట్రాఫిక్, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, విద్యుత్ వైరింగ్, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మండపాల వద్ద వాలంటీర్లను అందుబాటులో ఉంచాలన్నారు.డీజేలు, అధిక శబ్దంతో కూడిన లౌడ్‌స్పీకర్లకు అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. శబ్ద కాలుష్యానికి పాల్పడకుండా చూడాలని, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుశాఖకు సహకరించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

# కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయుధాలతో బెదిరించి దోపిడీకి పాల్పడిన నిందితుల అరెస్ట్...





వాస్తవ తెలంగాణ న్యూస్,/ కారును కొనుగోలు చేస్తామని నమ్మించి బాధితులను ఫార్మ్‌హౌస్‌కు రప్పించి పిస్టల్, కత్తితో బెదిరించి నగదు, ఐఫోన్, రెండు ఖరీదైన వాచ్‌లు మరియు మెర్సిడెస్ బెంజ్ కారు అపహరణ అపహరించారు. పోలీస్ లు ఎయిర్ పిస్టల్, కత్తి, ఐఫోన్, టిస్సోట్ ఠ కసినో వాచ్‌లు, వాహనాలు స్వాధీనం చేసుకొని నిందితుల పై క్రైం నెం.923/2026 సెక్షన్లు: 310(2) బి ఎన్ ఎస్ ఠ 27 ఆర్మ్స్ యాక్ట్ , 1959 కేస్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నెం.923/2026 కేసు దర్యాప్తులో, నిందితులైన చెప్యాల విద్యాప్రకాష్ రెడ్డి ఏ విద్య (ఏ 1), అబ్రబోయిన దీక్షిత్ (ఏ 2), ధరావత్ రాహుల్ (ఏ 3), అన్నభీమోజు సాయి వినీత్ (ఏ 4), కొమ్మెరి రాకేష్ (ఏ 5) కలిసి ముందస్తు పథకం ప్రకారం బాధితులను మోసపూరితంగా ఒక నిర్మానుష్య ప్రదేశానికి రప్పించి, ఆయుధాలతో బెదిరించి దోపిడీకి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. బాధితుడు మొహమ్మద్ ఇబ్రహీం అలీ వద్ద ఉన్న మెర్సిడెస్ బెంజ్ కారు బేయరింగ్ సీశీ. ఏపీ 16 బీ జెడ్ 2222ను కొనుగోలు చేస్తామని నమ్మించి, 30.08.2026న అతడిని అతని స్నేహితుడు మొహమ్మద్ రఫే హష్మీతో కలిసి కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని హోలీ మేరీ కాలేజ్ సమీపంలోని ఫార్మ్‌హౌస్ వద్దకు రప్పించారు. బాధితులు అక్కడికి చేరుకున్న అనంతరం ఏ 1తో పాటు ఏ 2 నుండి ఏ 5 వరకు నిందితులు కలిసి వారిని పిస్టల్ మరియు కత్తితో బెదిరించి, ఇనుప రాడ్, ట్యూబ్ లైట్ మరియు కర్రతో దాడి చేసి, వారి వద్ద ఉన్న నగదు, ఒక ఐఫోన్, బంగారు గొలుసు, టిస్సోట్ మరియు కసినో బ్రాండ్లకు చెందిన రెండు చేతి గడియారాలు మరియు మెర్సిడెస్ బెంజ్ కారును బలవంతంగా తీసుకెళ్లినట్లు దర్యాప్తులో తేలింది. తదనంతరం నిందితులు బాధితులు ఇద్దరినీ తమ వాహనంలో ఎక్కించుకొని నాగారం ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రాత్రి సుమారు 01:00 గంటలకు వదిలివేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అంతటితో ఆగకుండా, 11.09.2026న రాత్రి 20:53 గంటలకు ఏ 1 బాధితుడికి ఫోన్ చేసి, అతని మొబైల్ ఫోన్‌లో ఉన్న వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించి రూ.1,50,000/- డిమాండ్ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**నిందితుల అరెస్ట్:** దర్యాప్తు బృందం 13.09.2026న బోగారం క్రాస్ రోడ్స్ వద్ద ఏ 1 నుండి ఏ 5 వరకు ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని, పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి వేర్వేరుగా విచారించింది. విచారణలో ఏ 1 నుండి ఆ5 వరకు నిందితులు నేరంలో తమ తమ పాత్రను వెల్లడించినట్లు దర్యాప్తులో తేలింది. వారి వెల్లడించిన సమాచారంతో ఆయుధాలు, మొబైల్ ఫోన్ మరియు చేతి గడియారాలు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.నిందితుల వివరాలు ఏ 1) చెప్యాల విద్యాప్రకాష్ రెడ్డి ఏ విద్య, ఏ 2) అబ్రబోయిన దీక్షిత్, ఏ 3) ధరావత్ రాహుల్ ఏ 4) అన్నభీమోజు సాయి వినీత్, ఏ 5) కొమ్మెరి రాకేష్ వీరందరినీ 13.09.2026న అరెస్ట్ చేసి, న్యాయపరమైన విధివిధానాలను పాటించి, వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం గౌరవనీయ న్యాయస్థానం ముందు రిమాండ్‌కు తరలించారు.

**నిందితుల నేర పద్ధతి:** నిందితులు ముందుగా బాధితుడితో కారు కొనుగోలు వ్యవహారం పేరుతో పరిచయం పెంచుకొని, మెర్సిడెస్ బెంజ్ కారును కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో ఉన్నట్లు నమ్మించారు. అనంతరం బాధితుడిని మరియు అతని స్నేహితుడిని ఒక నిర్మానుష్య ప్రదేశానికి రప్పించి, ఫార్మ్‌హౌస్ వద్దకు తీసుకెళ్లి, పిస్టల్ మరియు కత్తిని ప్రదర్శించి భయభ్రాంతులకు గురిచేసి, ఇనుప రాడ్, ట్యూబ్ లైట్ మరియు కర్రతో దాడి చేశారు. తదుపరి బాధితుల వద్ద ఉన్న నగదు, మొబైల్ ఫోన్, రెండు చేతి గడియారాలు మరియు మెర్సిడెస్ బెంజ్ కారును బలవంతంగా తీసుకెళ్లారు. అనంతరం బాధితులను తమ వాహనంలో ఎక్కించుకొని నాగారం ట్రాఫిక్ సిగ్నల్ వద్ద వదిలివేశారు. కొన్ని రోజుల తరువాత ఏ 1 బాధితుడిని ఫోన్ ద్వారా సంప్రదించి, అతని వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించి అదనంగా రూ.1,50,000/- డిమాండ్ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**"ప్రజలకు పోలీస్ శాఖ విజ్ఞప్తి:** ప్రజలు వాహనాల కొనుగోలు, విక్రయాల విషయంలో పరిచయం లేని వ్యక్తులను పూర్తిగా నమ్మకుండా, వాహనం యొక్క యాజమాన్య వివరాలు, పత్రాలు మరియు లావాదేవీలను నక్రమంగా ధృవీకరించుకోవాలని కీసర పోలీసులు సూచిస్తున్నారు. వాహనం కొనుగోలు లేదా విక్రయాల పేరుతో నిర్మానుష్య ప్రదేశాలకు వెళ్లకుండా, అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ఎవరైనా ఆయుధాలు చూపించి బెదిరించినా, వ్యక్తిగత ఫోటోలు లేదా ఇతర సమాచారాన్ని సోషల్ మీడియాలో పెడతామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసినా, భయపడకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కీసర పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కేసు దర్యాప్తు ఎస్. చక్రపాణి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, జవహర్‌నగర్ పర్యవేక్షణలో, ఎ. ఆంజనేయులు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బిక్కి రమేష్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,, బీ. నాగరాజు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, , వీ వెంకట రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మరియు కె శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కీసర పోలీస్ స్టేషన్, సిబ్బంది సహకారంతో సమర్థవంతంగా నిర్వహించబడింది. కేసులో నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయడంతో పాటు, నేరానికి ఉపయోగించిన ఆయుధాలు మరియు దోపిడీకి గురైన ఆస్తిలో కొంత భాగాన్ని స్వాధీనం చేసుకున్న కీసర పోలీసుల దర్యాప్తు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.

## వినాయక చవితి సందర్భంగా అనంత్ రెడ్డి అద్వర్యం లో 1500 మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ...

### ---భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ ముఖ్యం అనంత్ రెడ్డి..




ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్ మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘాట్కేసర్ సర్కిల్ నాగారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగారం మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు. సుమారు 1500 మట్టి గణేష్ విగ్రహాలను నాగారం, శిల్పనగర్ మరియు రాంపల్లి విలేజ్ ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ హాజరయ్యారు. అలాగే మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, గూడూరు ఆంజనేయులు గౌడ్, కృష్ణారెడ్డి, అన్నం రాజు సురేష్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ ప్రెసిడెంట్ వెంకట్తో పాటు కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌకుట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి, వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా జరుపుకోవాలని కోరారు. మట్టి విగ్రహాల వినియోగం ద్వారా చెరువులు, నీటి వనరులు కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంత్ రెడ్డి తెలిపారు.మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది అని పర్యావరణ స్నీ కాపాడడం ప్రజలు భాగస్వాములు అయినందుకు అనంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

## అల్వాల్ సర్కుల్లో 5000 వేల మట్టి గణపతుల పంపిణీ




"వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ /.మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం" నినాదంతో కార్యక్రమం అల్వాల్, సర్కిల్ పరిధిలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ అల్వాల్ సర్కిల్ పరిధిలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు, మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రజలను ప్రోత్సహించేలా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు కేబుల్ శేఖర్‌తో పాటు తుర్కపల్లి డివిజన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి,కృష్ణ గౌడ్, నిమ్మ అశోక్ రెడ్డి, మల్లేష్, నరేష్, మధుసూదన్, శివకుమార్, కేబుల్ కిట్టు , సాయి గౌడ్ ,తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మట్టి గణపతి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన వినాయక చవితిని జరుపుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794